
andhrajyothy.com
సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.0; కనిష్ఠం 20.5

ఆంధ్రజ్యోతి

ఆదిలాబాద్ జిల్లా వార్తలు

5

మంగళవారం 10 డిసెంబరు 2024





ప్రారంభిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

రిమ్స్‌లో విజయ డెయిరీ పార్లర్

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆవరణలో తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయ డెయిరీ పార్లర్‌ను సోమవారం కలెక్టర్ రాజర్షిషా ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేశారు. విజయ డెయిరీ ద్వారా అందించే వస్తువులను ప్రజలు ఆదరించాలన్నారు. ఇందులో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, విజయ డెయిరీ డీడీ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తుడుందెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ గణేష్

హక్కుల కోసం పోరాడుతాం

● తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు

7

అసెంబ్లీకి ట్రాక్టర్‌పై వెళ్లిన ఎమ్మెల్యే

● అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు వినూత్నంగా హాజరు

వివరాలు 6లో...



ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

మండలాల వారీగా వచ్చిన ఇందిరమ్మ దరఖాస్తుల వివరాలిలా..


ఆదిలాబాద్ మున్సిపాలిటీ	- 31,153	జైనథ్	- 15,476
ఆదిలాబాద్ రూరల్	- 11,392	మావల	- 1,505
బజార్‌హత్నూర్	- 8,797	నార్నూర్	- 8,714
బేల	- 12,083	నేరడిగొండ	- 8,902
భీంపూర్	- 7,433	సిరికొండ	- 5,470
బోథ్	- 13,056	తలమడుగు	- 10,551
గాదిగూడ	- 6,474	తాంసి	- 4,852
గుడిహత్నూర్	- 9,514	ఉట్నూర్	- 17,515
ఇచ్చోడ	- 12,874	మొత్తం	1,97,448
ఇంద్రవెల్లి	- 11,687		



'ఇందిరమ్మ' సర్వేకు.. అడ్డంకులు



- జిల్లాలో లక్షా 97వేల 448 ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు
- సర్వే విధులకు హాజరు కాని పంచాయతీ కార్యదర్శులు
- ఇందిరమ్మ ఇల్లు ఉంటే.. మళ్లీ పథకానికి అనర్హులే
- డబుల్ బెడ్‌రూం ఇళ్ల లక్కీడ్రాపై.. ఎటూ తేల్చని ప్రభుత్వం
- సొంతింటి కోసం నిరుపేదలకు తప్పని ఎదురుచూపులు



ఆదిలాబాద్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకానికి ఆదిలోనే అడ్డంకులు ఎదురవుతున్నాయి. పథకం అమలును పారదర్శకంగా చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ఆధారంగానే లబ్ధిదారుల ఎంపిక, ఇళ్ల మంజూరును చేసేందుకు కసరత్తు చేస్తోంది. డిసెంబరు 5న ఇందిరమ్మ యాప్‌ను ఆవిష్కరించి అందుబాటులోకి తీసుకొచ్చారు. 6న మండలస్థాయిలో ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ నెల 7 నుంచి ప్రజాపాలనలో వచ్చిన ఇందిరమ్మ దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంది. అయితే పంచాయతీ కార్యదర్శులు మొబైల్ బేస్ సర్వే విధులకు హాజరుకాక పోవడంతో సర్వే పనులు ముందుకు సాగడం లేదు. జిల్లా ఉన్నతాధికారులకు ఏమీ చేయలేని పరిస్థితి ఎదురవుతుంది. దీంతో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేందుకు జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో లక్షా 97 వేల 448 ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే మొదటి విడతలో ఒక్కో నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్ల మంజూరును చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ లెక్కన జిల్లాకు సుమారుగా 10వేల వరకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యే అవకాశం కనిపిస్తోంది. దరఖాస్తులు మాత్రం లక్షల్లో రావడంతో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో ఇబ్బందులు తప్పవన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సొంతింటి కోసం అర్హులైన నిరుపేదలకు ఏళ్ల తరబడి ఎదురుచూపులు తప్పడం లేదు.

విధులకు డుమ్మా

ఇందిరమ్మ ఇళ్ల సర్వే విధులకు పంచాయతీ కార్యదర్శులు హాజరుకాక పోవడంతో పరిస్థితి మళ్లీ మొదటికే వచ్చింది. ఇంటింటికీ తిరుగుతూ మళ్లీ ఇందిరమ్మ సర్వేను చేయలేమంటూ చేతులెత్తేస్తున్నారు. ప్రాథమిక విధులు కాకుండా ఇతర శాఖల విధులను తమపై రుద్దడం ఏమిటన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే జిల్లా అధికారులు పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అలాగే యూజర్ పాస్‌వర్డ్ ఐడీలను జారీ చేశారు. సోమవారం నుంచి పూర్తిస్థాయిలో ఇంటింటా సర్వేను చేపట్టి అర్హులైన లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాల్సి ఉండగా.. పంచాయతీ కార్యదర్శులు విధులకు హాజరుకాక పోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికే మండలాల వారీగా ఎంపీడీవోలకు తమ సమస్యలను పరిష్కరించాలంటూ వినతిపత్రాలను అందజేశారు. ఇటీవల నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలోనే ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించడం జరిగిందని.. ఆ జాబితా ఆధారంగానే ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేస్తే పంచాయతీ కార్యదర్శులపై పని భారం తగ్గుతుందంటూ సూచిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 51 మంది వోపీఎస్, జేపీఎస్‌లతో సర్వేను చేపట్టేందుకు సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం

: శ్రీలత, డీపీవో, ఆదిలాబాద్



ఇందిరమ్మ సర్వేకు పంచాయతీ కార్యదర్శులు హాజరు కావడం లేదని మండల స్థాయిలో వినతిపత్రాలను అందించారు. దీంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేస్తున్నాం. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 51 మంది వోపీఎస్, జేపీఎస్‌లతో ఇందిరమ్మ దరఖాస్తుదారుల వివరాలను సేకరించి యాప్‌లో నమోదు చేస్తాం. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటాం. పంచాయతీ కార్యదర్శులతో చర్చలు జరిపేందుకు ప్రయత్నిస్తున్నాం.

యాప్ ఒకే అంటేనే ఇల్లు

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీని ఆధారంగానే లబ్ధిదారులను ఎంపిక చేసే అవకాశం ఉంది. యాప్‌లో పేర్కొన్న వివరాల ఆధారంగానే లబ్ధిదారుల ఎంపిక ఉంటుంది. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులు, రాజీవ్ స్వగృహ మరిన్ని ప్రభుత్వ పథకాల కింద ఇప్పటికే ఇళ్లను దక్కించుకున్న వారికి ఈసారి అవకాశం ఉండదని అధికారులు పేర్కొంటున్నారు. అన్ని రకాల అర్హులుగా ఉండి.. సొంతంగా స్థలాన్ని కలిగి ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యే అవకాశం ఉంటుంది. ఇందులో దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే ఇళ్ల కేటాయింపుతో ప్రభుత్వానికి కొంత అనుకూలంగానే ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కానీ మొదటి దశలో ఇల్లు దక్కని నిరుపేదల నుంచి అదేస్థాయిలో వ్యతిరేకత కూడా వ్యక్తమయ్యే అవకాశం ఉందంటున్నారు.

లక్కీడ్రా అంతా ఉత్తిదేనా?

గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన డబుల్‌బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల

(తరువాయి 6వ పేజీలో...)

పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి

● సీపీవో వెంకటరమణ

తాంసి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుతం వాతావరణంలో మార్పులు సంభవించడం వలన ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు కోసం చేపట్టిన పారిశుధ్యం పనులను వేగవంతం చేయాలని జిల్లా ప్రణాళిక అధికారి వెంకటరమణ అన్నారు. సోమవారం మండలంలోని పొన్నారి గ్రామంలో చేపడుతున్న పారిశుధ్యం పనులను ఆయన పరిశీలించారు. గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ఎక్కడైనా మురికినీరు నిలువ ఉందో ఆరా తీశారు. మురికి కాలువల పరిశుభ్రతపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. దోమల తీవ్రత ఉందా అని ప్రజలను అడిగి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవైనా వ్యాధులు సోకితే ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా కలుషిత నీరు తాగకుండా ఉండాలని అన్నారు. ప్రతివారం తాగునీటి పథకాల్లో క్లోరినేషన్ చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గడ్డం మోహన్ రెడ్డి, గంగన్న తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

● పీవో ఖుష్బుగుప్తా



అర్జీదారులతో మాట్లాడుతున్న పీఓ ఖుష్బుగుప్తా

ఉట్నూర్, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని గిరిజనుల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ చాంబర్‌లో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజాసమస్యల అర్జీలను ఆమె స్వీకరించారు. గాదిగూడ మండలం శివన్నార గ్రామానికి చెందిన రాజు తమ గ్రామానికి అంగన్‌వాడీ సెంటర్, సీసీ రోడ్డు మంజూరు చేయించామని, బేల మండలం గణేష్‌పూర్ గ్రామానికి చెందిన మడావి లస్మా తనకి ఏడ్ల జత మంజూరు చేయాలని, సిర్పూర్ యూ మండలం మెట్టిగూడ గ్రామానికి చెందిన పెందోర్ భువనేశ్వరి తనకి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించా లని, బీమని మండలం కర్జిబీంపూర్ గ్రామానికి చెందిన టేకం పోషన్న తనకు బోర్‌వెల్ మంజూరు చేయించామని కోరారు. వివిధ ప్రాం తాల నుంచి వచ్చిన గిరిజనులు పించన్లు, ఇం దిరమ్మ ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరి ష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సం బంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీవో జనరల్ జాదవ్ వసంత రావు, ఏపీవో పీవీటీజీ మేస్రం మనోహర్, సీడీపీఓ మాస ఉమాదేవి, డీపీఓ ప్రవీణ్, మేనేజర్ లింగు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీబీ ఛైర్మన్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



కరంజిలో డీసీసీబీ ఛైర్మన్ అడ్డిభోజారెడ్డిని పరామర్శిస్తున్న నాయకులు

జైనథ్, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ డీసీసీబీ ఛైర్మన్ అడ్డిభోజారెడ్డి మామ ఏనుగు లింగారెడ్డి (95) సోమవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జైనథ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం కరంజి గ్రామానికి చేరుకొని అడ్డిభోజారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జైనథ్ మార్కెట్ కమిటీ అల్లూరి అశోక్‌రెడ్డి, జైనథ్ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ అడ్డిరూకేష్‌రెడ్డి, జైనథ్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ గడ్డంజగదీశ్‌రెడ్డి జైనథ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి

● అదనపు కలెక్టర్ శ్యామలాదేవి



అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 09 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం సమావేశమందిరంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 78 అర్జీలను అర్జీదారుల నుంచి స్వీకరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వినోద్‌కుమార్, జడ్పీ సీఈఓ జితేందర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పింఛన్ వచ్చేలా చూడండి..

పింఛన్ డబ్బులు వచ్చేలా చూడాలని గాదిగూడ మండలం మేడిగూడ గ్రామానికి చెందిన పలువురు ప్రజావాణిలో విన్నవించుకున్నారు. కొన్ని ఏండ్లుగా పింఛన్ రాక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ గ్రామంలో దాదాపు 16 మందికి వితంతు, వృద్ధాప్య పింఛన్ రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పింఛన్ మంజూరు చేయాలని కోరారు.

రుణమాఫీ చేయండి సారు..

ప్రభుత్వం రుణమాఫీ చేయాలని పలువురు రైతులు ఆదిలాబాద్ ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఉట్నూర్ మండలంలోని శాంపూర్ గ్రామానికి చెందిన దాదాపు 30 మంది రైతులకు రుణమాఫీ కాలేదని వాపోయారు. రూ.2 లక్షల కంటే తక్కువగా రుణం ఉన్నా రుణమాఫీ కాలేదన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు రుణమాఫీ అయ్యేలా చూడాలని వారు కోరారు.

స్కూల్‌స్కావెంజర్ల వేతనాలు ఇవ్వాలి..

ఆదిలాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లుగా విధులు నిర్వహిస్తున్న వారికి వేతనాలు ఇవ్వాలని ప్రజావాణిలో వారు విన్నవించారు. ఆగస్టు నుంచి నవంబర్ వరకు 5 నెలల వేతనం రావాల్సి ఉందని, ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే వేతనాలు విడుదల చేయాలని కోరారు.

3.8 కిలోల గంజాయి స్వాధీనం.. ముగ్గురి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న వన్‌టౌన్ సీఐ బి.సునీల్ కుమార్

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 09 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్రవాహనంపై అక్రమంగా తరలిస్తున్న 3.8 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్‌టౌన్ సీఐ బి.సునీల్ కుమార్ తెలిపారు. సోమవారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని దార్లొద్దీ నుంచి గంజాయి ఆదిలాబాద్‌కు ద్విచక్రవాహనంపై తీసుకొని వస్తుండగా వన్‌టౌన్ ఎస్సై అశోక్ సిబ్బందితో కలిసి ఏరోడ్రం సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. దార్లొద్దీకి చెందిన గెడం సురేష్(21), సిడాం సురేష్ (19), బేల మండలంలోని గార్కగూడ గ్రామానికి చెందిన మెస్రం శ్రీహరి (19) వారిని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి



పరామర్శిస్తున్న మాజీ మంత్రి జోగురామన్న

జైనథ్, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): జైనథ్ మండలంలోని ఆనంద్‌పూర్, జైనథ్ గ్రామాలలో వివిధ కారణాలతో మృతిచెందిన కుటుంబాలను రాష్ట్ర మాజీ మంత్రి జోగురామన్న సోమవారం ఆయా గ్రామాలకు చేరుకొని పరామర్శించారు. ఆదిలాబాద్ మాజీ స్పిన్నింగ్ మిల్ ఛైర్మన్ పుంద్రు ఆశారెడ్డి భార్య పుంద్రు విజయలక్ష్మి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి జోగురామన్న జైనథ్ చేరుకొని పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన కుంట నాగరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. అదే విధంగా జైనథ్ మండలంలోని ఆనంద్‌పూర్ గ్రామానికి చెందిన రాజీవ్‌రెడ్డి, నిమ్మలదశరథ్ కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రోకండ్ల రమేష్, ఆదిలాబాద్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మెట్టు ప్రహ్లాద్, మాజీ గ్రంథాలయ ఛైర్మన్‌రావు, మనోహర్ తదితరులున్నారు.

బోథ్ ఎంపీఈవో బదిలీ

బోథ్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : బోథ్ మండల గ్రామ పంచాయతీ అధికారిగా వ్యవహరిస్తున్న జీవన్‌రెడ్డి ఇంద్రవెల్లి మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో భీంపూర్ మండల గ్రామ పంచాయితీ అధికారి జి.కుమార్‌ను బోథ్‌కు బదిలీ చేశారు.

సాఫ్ట్‌బాల్ పోటీలలో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

నేరడిగొండ, డిసెంబర్9 (ఆంధ్రజ్యోతి): ఇటీవల నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ కేజీబీవీకి చెందిన ఆరుగురు విద్యార్థినిలు మంచి ప్రతిభ కనబరిచి కాంశ్య పథకం సాధించారని ఎస్ఓ రజిత తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో కాంశ్య పథకం సాధించిన విద్యార్థినిలు ఆర్.శ్రీలేఖ, డి.శిరీష, జె. అనిత, టి.శిరీష, ఎం.శ్రీనిత్య బి.వనితలు ఉన్నారని వీరికి ప్రత్యేక అధికారి రజిత, పీఈటీ స్నేహ, ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలను అభినందించారు. జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు.

జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో...

జిల్లా విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుమారి విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. జిల్లా విభాగంలో ద్వితీయ బహుమతి పొందినం దుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను విద్యార్థులను, డీఈవో ప్రణీత, డీసీసీబీ ఛైర్మన్ అడ్డిభోజారెడ్డిలు జిల్లా కేంద్రంలో అభినందించారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

తాంసి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రానున్న పంచాయతీ ఎన్నికల్లో ఏర్పాటు చేసే పోలింగ్ బూత్‌లను సోమవారం మండల అధికార యంత్రాంగం పరిశీలిం చా రు. మండలంలోని అంబుగావ్, గిరిగావ్, పాలుడి గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ బూత్‌లు ఏ మేరకు ఉపయోగపడతాయో పరిశీలించారు. ప్రజలకు ఓటు వేసేందుకు సౌకర్యంగా ఉన్నాయో లేవో క్షుణ్ణంగా పరిశీలించి ప్రజల అభిప్రా యాల ను సేకరించారు. ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఎలాంటి అవాంతరాలు కలుగకుండా ఉండేందుకు కోసం ఇప్పటి నుంచి తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

'ప్రజాభిప్రాయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పాలన'

ఆదిలాబాద్‌అర్బన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజా అభిప్రాయాలకు వ్యతిరే కంగా ప్రభుత్వ పాలన కొనసాగించడమే కాకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సైతం మార్చేయడం అమానుషమని బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షులు బుట్టి శివకు మార్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కోట్లాది మంది ప్రజలు గౌరవించే తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాం గ్రెస్ ప్రభుత్వం వారి అనుకూలంగా చేతి గుర్తు సింబల్ ఏర్పాటు చేసి పెట్టడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తే ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడడం, ప్రజా గొంతు నొక్కడం అవుతుందన్నారు.

'ఇందిరమ్మ' సర్వేకు అడ్డంకులు

(5వ పేజీ తరువాయి...)

ఎంపికపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లబ్ధిదారులను ఎంపిక చేసి యేడాది గడిచి పోయినా- ఇప్పటి వరకు అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లను కేటాయించ లేదు. అసలు ఈ జాబితా ప్రకారం డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయిస్తారా? లేదా?- మళ్లీ కొత్తగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారా? అనే దానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. గతంలో మున్సిపల్ పరిధిలో 812 మంది లబ్ధిదారులను లక్కీ డ్రా ద్వారా అధికారులు ఎంపిక చేశారు. ఇందులో చాలా అవకతవకలు జరిగినట్లు అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వం మారడంతో లబ్ధిదారుల జాబితాను అధికారులు పక్కన పడేశారు. మున్సిపల్ పరిధిలో కేఆర్‌కే కాలనీ, మావలలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించి వదిలేశారు. నిరుపయోగంగా మారడంతో ఈ నిర్మాణాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. దీంతో కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేసిన నిరుపేదలకు ప్రయోజనమే లేకుండా పోయిందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

అసెంబ్లీకి ట్రాక్టర్‌పై వెళ్లిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే



ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 09 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ వినూత్నంగా సమావేశాలకు హాజరయ్యారు. అందరూ ఎమ్మెల్యేలు కాన్వాయ్, సెక్యూరిటీతో రాగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ట్రాకర్‌పై వచ్చారు. స్వయంగా తానే నడుపుతూ అసెంబ్లీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆయనతోపాటు ముథోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్, కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ ఉన్నారు.

అసెంబ్లీలో సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే.

317 జీవో ఉద్యోగులకు పెను శాపంగా మారిందని, ప్రభుత్వం వారి సమస్యను పరిష్కరించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను గత ప్రభుత్వం చిన్నాభిన్నం చేసిందన్నారు. వెంటనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సీఎం దృష్టి సారించాలని, భవిష్యత్తులో పెద్ద మార్పులు, చేర్పులు జరిగినప్పుడు మిగతా పక్షాల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుంటే బాగుంటుందని సూచించారు.

ఆర్థిక అక్షరాస్యత బీమా పథకాల పై అవగాహన

ఉట్నూర్, డిసెంబర్9 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరు వ్యక్తిగత పొదుపు ఖాతాలు కలిగి ఉండాలని నాబార్డు క్షేత్ర స్థాయి కో ఆర్డినేటర్ లోకరామ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నీలగొందిలో నాబార్డు వారి సౌజన్యంతో సహకార బ్యాంక్ శాఖ ఉట్నూర్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా నాబార్డు రామ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి బ్యాంకులో పొదుపు ఖాతా తప్పనిసరిగా ఉండవలెనన్నారు. పీఎం జీవనజ్యోతి, సురక్ష భీమా, అటల్ పెన్షన్ భీమా యోజన పథకాల పై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపటేల్, ఫీల్డ్ ఆఫీసర్, పంచాయతీ సెక్రటరీ, సహకార సంఘం డైరెక్టర్, రైతులు పాల్గొన్నారు.

దినసరి ఉద్యోగుల వేతనాల బడ్జెట్ విడుదల

ఉట్నూర్, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ కమిషనర్ దినసరి నాలుగో తరగతి ఉద్యోగుల వేతనాల బడ్జెట్ విడుదల చేశారని ఉమ్మడి జిల్లా గిరిజన సంక్షేమ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు కేబీసీ నారాయణ, జిల్లా అధ్యక్షులుషౌకాత్ హస్సేన్ తెలిపారు. గిరిజన సంక్షేమ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ దిలీప్‌కుమార్‌ని కలిసి పలు సమస్యల పై దరఖాస్తు అందించామన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు 70లక్షలు, నిర్మల్ జిల్లాకు రూ.19.70లక్షలు బడ్జెట్ రిలీజ్ చేసినందుకు ఉన్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సౌకత్‌హస్సేన్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, కమలాబాయి, ఈరమ్మ, రంబ, అశోక్, సోనీరావు, విఠల్, జంగు, నితిన్‌లు పాల్గొన్నారు.

కైలాస్‌టేకిడి ఆలయం దర్శించుకున్న మాజీ ఎంపీపీ

బోథ్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : బోథ్ మండలంలోని నిగ్ని మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న శివాలయాన్ని సోమవారం మాజీ ఎంపీపీ శ్రీనివాస్ మండలంలోని పలువురు మాజీ సర్పంచ్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించారు. ఎంపీపీని లింబాజీ మహారాజ్ సాదరంగా స్వాగతించి ఆశీర్వదించారు.

నేడు బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ

బోథ్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యం నిరసిస్తూ బీజేపీ బోథ్ నుండి గుడిహత్నూర్ వరకు బైక్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు బిజెపి మండల కన్వీనర్ బోరే రవీందర్ తెలిపారు. కార్యక్రమాన్ని ఉదయం 10.30 గంటలకు ప్రారంభిస్తున్నామన్నారు. కార్యక్రమానికి జిల్లా ఎంపీ జి.నగేష్‌తో పాటు రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, బిజెపి శక్తి కేంద్ర అధ్యక్షులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం గుడిహత్నూర్ మండల కేంద్రంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

హనుమాన్ స్వాముల నగర సంకీర్తన



గ్రామంలో నగర సంకీర్తన చేస్తున్న హనుమాన్ భక్తులు

బోథ్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కౌటా (బి) గ్రామంలో సోమవారం ఉదయం నగర సంకీర్తన గావించారు. మాలధారణ గావించిన భక్తుల దీక్షలు ముగుస్తుండడంతో నగర సంకీర్తన నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా రామనామ స్మరణ చేస్తూ, భక్తిగీతాలు ఆలపిస్తూ శోభాయాత్ర చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజాసేవ భవన్‌లో కేక్ కట్ చేసి తినిపించుకుంటున్న మాజీ మున్సిపల్ చైర్మన్, నాయకులు



మావలలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

ఆదిలాబాద్‌అర్బన్, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఆ పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రజాసేవాభవన్‌లో ఏర్పాటు చేసిన సోనియాగాంధీ జన్మదిన వేడుకలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్‌రావ్ పాటిల్‌లు కేక్‌కట్ చేశారు. అనంతరం ఒకరినొకరు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ దిగంబర్‌రావు పాటిల్ జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు మునిగెల నర్సింగ్, కౌన్సిలర్లు బండిరి సతీష్, నందనర్సింగ్, దర్శనాల లక్ష్మణ్, నాయకులు లోకప్రవీణ్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, దొగ్గరి రాజేశ్వర్, లత, ప్రభావతి, శ్రీలేఖ, సోనియా తదితరులు పాల్గొన్నారు. మరోపక్క మాజీ మంత్రి దివంగత రాంచంద్రారెడ్డి నివాసంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబకంటి అశోక్, పలువురు నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్‌కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఇందులో సాజిద్‌ఖాన్, నాయకులు తదితరులున్నారు.

సోనాల మండల కేంద్రంలో..

బోథ్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సోనాల మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్నతో కలిసి వంద మంది వృద్ధులకు స్వెటర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సోనాల పట్టణ అధ్యక్షుడు సి. అనిల్, సోషల్‌మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లఅరుణ, సీనియర్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, కె.పోతన్న, శ్రీధర్, సత్యనారాయణ, రాజేష్, ఇసురు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మ

మావల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్వరాష్ట్ర ప్రదాత, స్వరాష్ట్ర కాంక్ష నెరవేర్చి నాలుగు కోట్లాది మంది తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం చేసిన తల్లి సోనియాగాంధీ అని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని మావల మండల కేంద్రంలో బోరంచు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, అసెంబ్లీ కో ఆర్డినేటర్ మహ్మద్ ఇర్ఫాన్, దామోదర్‌రెడ్డి, గోవర్ధన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన్, దామోదర్‌రెడ్డి, గోవర్ధన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వేముల, సురేష్, రాజేందర్, గౌతమ్, కౌన్సిలర్ ముబారక్, ఖయ్యూం, కిరణ్ పాల్గొన్నారు.

బోథ్‌లో..

బోథ్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ పట్టణ కాంగ్రెస్ నాయకులు మెరుగు భోజన్న, శేఖర్, మహమ్మద్ రహీముద్దీన్, గడ్డల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సోమవారం గుడిహత్నూర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియాగాంధి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల కరుణాకర్, ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ సెద్మకి ఆనంద్ రావ్, నాయకులు గున్నాల గణేష్ గౌడ్, శ్యామ్‌రావ్, ఆరిఫ్‌ఖాన్, దుబ్బాక నరేష్, విష్ణు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ మండల కేంద్రంలో..

సిరికొండ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సిరికొండ మండల కేంద్రంలో పాటు పొన్న గ్రామంలో సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘురాం, ఇమామ్, రంజాన్, పాండు, రషీద్, బహదుపటేల్, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యలో..

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సోనియమ్మకు జన్మదినం సమగ్ర శిక్షా శిక్ష దినం అనే వినూత్న నిరసన కార్యక్రమాన్ని సమగ్ర శిక్ష ఉద్యోగులు నిర్వహించారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌక్‌లో ఈ వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. సోనియా గాంధీ చిత్రపటానికి పలను అలంకరిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నినాదాలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలని, తక్షణమే పే స్కేల్స్ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

బయటపడ్డ విభేదాలు

బోథ్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : నూతనంగా ఏర్పాటైన సోనాల మండలంలో కాంగ్రెస్ పార్టీ గ్రూప్ వివాదాలు తీవ్రమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలు గ్రూపుల వారీగా జరుపుకున్నారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ యూత్ ఎన్నికలలో పోటీ చేసిన ఓ యువ నాయకుని ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకోగా మరో చోట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ నాయకులు వేరువేరుగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఏడాది క్రితం వరకు అధికారాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ వారు అధికారంలోకి వచ్చాక కలిసి అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాల్సి ఉండగా గ్రూపు విభేదాలతో చీలిపోవడం వల్ల పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నష్టం చేకూరుతుందని పరిశీలకులు అంటున్నారు. ఇకనైనా సోనాల కాంగ్రెస్ పార్టీని గాడిలో పెట్టాల్సిన బాధ్యత పైస్థాయి నాయకులపై ఉంది.

నిర్మల్ జిల్లాలో ..



నిర్మల్ జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. డీసీసీ క్యాంపు కార్యాలయంలో పీసీసీ ఆదేశం మేరకు మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, గ్రంథాలయ చైర్మన్ అర్జుమన్ అలీ, ఏఎంసీ చైర్మన్ భీమ్‌రెడ్డి, తదితరులు కేక్ కట్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సోనియా చలువ వల్లనే అన్నారు. నాయకులు ఎంబడి రాజేశ్వర్, సమరసింహా రెడ్డి, రాకేష్, అయ్యన్నగారి పోశెట్టి, కుంట వేణుగోపాల్, అజహర్, మతిన్, మోహిన్, సోమేష్, సబా కలీం, తదితరులు పాల్గొనున్నారు.

తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ సోనియాగాంధీతోనే నెరవేరింది



ఖానాపూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సోనియాగాంధీతోనే నెర వేరిందని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం అన్నారు. సోమ వారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తాలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, కౌన్సిలర్ కిషోర్‌కుమార్, నాయకులు ఆకుల వెంకాగౌడ్, తోట సత్యం, మడిగెల గంగాధర్, జన్నారపు శంకర, గౌరె గంగాధర్, కట్ట శ్రీనివాస్, గుడాల రాజన్న, గాజుల గంగన్న, నిట్ట రవి, మేదరి రాజేశ్వర్, సార్ల నర్సయ్య, నేత శ్యామ్, జహీర్, ఎల్మల శోభన్ బాబు, జంగిలి శంకర్, బి. ప్రవీణ్, ఆర్, అశోక్, తదితరులున్నారు.

పెంబిలో..

పెంబి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తులాల శంకర్, అశోక్ రావు, గుగ్గిళ్ల భూమేష్, సల్ల దేవేందర్, భీమ్‌రావు, రమేష్, చారి, వసంత్, బాలకృష్ణ, ఆదిల్, తదితరులు ఉన్నారు.

సారంగాపూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలని స్వర్ణలో గల ఆశ్రమ పాఠశాలలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది సొంత నిధులతో బోర్‌వెల్‌ను వేయించి విద్యార్థులకు తాగునీరు సౌకర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం చేసుకున్న ఆత్మహత్యలు చూడలేక ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియాగాంధీకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అట్ల పోతారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సత్యపాల్‌రెడ్డి, భోజన్న, నక్క రాజన్నలతో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

భైంసా, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : భైంసా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోసోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్ వెల్లడించారు. సోమవారం భైంసాలో పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాపాలన ముగింపు, సోనియా గాంధీ జన్మదిన వేడుకల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేక్ కట్ చేసి పార్టీ ప్రతినిధులు ఒకరికొకరు తినిపించుకున్నారు. నియోజక వర్గ పరిధిలోని కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నాయి.

'ఏడాది పాలనలో ఎడతెగని వేదన'

భైంసా, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలన ఎడతెగని అవేదనను మిగిల్చిందని బీఆర్ఎస్ ముథోల్ నియోజక వర్గ కమిటీ సభ్యుడు డా. కిరణ్ కోమ్రేవార్ ఆరోపించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై పత్రిక ప్రకటనను విడుదల చేశారు. దశాబ్ద కాలం పాటు కేసీఆర్ హయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రగతిని ఏడాది కాలంలో పాడు చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని పురోగమనం నుంచి తిరోగమన దిశలోకి తీసుకవెళ్లారని ఆరోపించారు. పన్నెండు నెలల కాలంగా రాష్ట్ర ప్రగతి అటకెక్కిందని, సంక్షోమం ముంచుకవస్తోందని అవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఫిరాయింపులు, దబాయింపులు, బుకాయింపులు, నిర్బంధకాండలతో పాలన కొనసాగిస్తోందని దుయ్యబట్టారు. భావ స్వేచ్ఛకు భంగం వాటిల్లిందని, నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా పోయిందన్నారు. ప్రజాస్వామ్యం పూర్తి స్థాయిలో అపహస్యం పాలవుతోందన్నారు. ప్రభుత్వానికి గుణపాఠం నేర్పేందుకు ప్రజలు సంసిద్ధులవుతున్నారని పేర్కొన్నారు.

వార్డుల వారీగా విభజన చేపట్టాలి

కుంటాల, డిసెంబరు, 9: (ఆంధ్రజ్యోతి) : ఇటీవల నిర్వహించిన ఇంటింటి సర్వేలో వార్డుల వారీగా విభజన పనులను ముమ్మరంగా చేపట్టాలని ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో రహీం అన్నారు. ఈ సందర్భంగా సర్వేలో చేపట్టిన ఒక కుటుంబానికి చెందిన వారి వివరాలు ఒకే వార్డులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక కంప్యూటర్ల వద్దకు వెళ్లి నమోదులో తప్పులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

సీఎం కప్ క్రీడలకు స్థల పరిశీలన

లక్ష్మణచాంద, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించేందుకు మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానాన్ని ఎంపీడీవో రాధా రాథోడ్ సోమవారం పరిశీలించారు. ఈ నెల 12న జరగబోయే మండల స్థాయి సీఎం కప్ క్రీడల నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గ్రామ పంచాయతీల వారీగా క్రీడాకారుల వివరాలను పంచాయతీ కార్యదర్శి నుంచి తీసుకుంటున్నామని, 12వ తేదీ రోజు జరగబోయే మండల స్థాయి క్రీడా పోటీలకు అన్ని రకాల సదుపాయాలు సమకూర్చటం కోసం సంబంధిత అధికారులైన ఎంపీవో అమీర్ ఖాన్, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో పీడీలు వై. వి. రమణ రావు, కే. శ్రీనివాస్, వాసుదేవ రెడ్డి, ఎంపీవో అమీర్ ఖాన్, పంచాయతీ సెక్రటరీ విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాందలో 108 అంబులెన్స్ ప్రారంభం

లక్ష్మణచాంద, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలానికి 108 అంబులెన్స్ వాహనం మంజూరు కావటం ఎంతో సంతోషమని నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటెల శ్రీనివాస్ సోమవారం అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా లక్ష్మణచాంద మండలానికి మంజూరు అయినటువంటి 108 అంబులెన్స్ వాహనానికి స్థానిక అష్టభుజ వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రారంభోత్సవ పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల కేంద్రానికి 108 అంబులెన్స్ మంజూరవడం ఎంతో సంతోషమని, ఈ మంజూరుకి కృషి చేసి డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాహనం ద్వారా మండల ప్రజలకు అత్యవసర సేవలు త్వరితగతన అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒడ్నాల రాజేశ్వర్, మాజీ జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకరి సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిపురం నాగేష్, ముద్రబోయిన దినేష్, గంగయ్య, బిర్కుల నర్సయ్య, సొన్న భీమేష్, ఎస్. సుభాష్, మంగళపల్లి గణేష్, కొట్టూరి నరేందర్, అస్గర్, 108 సిబ్బంది సత్యం రెడ్డి, శ్రీకాంత్, నవీన్, రాజు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లలో పోటీతత్వం పెరుగుతుంది

లక్ష్మణచాంద, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : టాలెంట్ టెస్ట్‌లలో పాల్గొనటం వలన విద్యార్థులలో పోటీతత్వం పెరుగుతుందని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ సోమవారం అన్నారు. తెలంగాణ బయోసైన్స్ ఫోరం ఆధ్వర్యంలో లక్ష్మణచాంద మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ప్రభుత్వ, కేజీబీవీ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ బయోసైన్స్ ఫోరం తరుపున పరిశీలకులుగా గంగాసురేష్, వేముల సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

రాంటెక్‌లో పశు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరం

ముథోల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాంటెక్ గ్రామంలో సోమవారం పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో పశు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి డా. బలిక్ అహ్మద్, ఆదిలాబాద్ పశు గణన అధికారి డా.రామారావు రాథోడ్‌లు మాట్లాడుతూ.. కృత్రిమ గర్భధారణ వల్ల కలిగే లాభలు, దేశవాళీ పశువులకు మేలు రకం వీర్యదానం వలన మేలు జాతి దూడలు పుట్టి పాల దిగుబడులు పెరగడం వలన రైతులు ఆర్థికంగా లాభాలు గడించవచ్చన్నారు. ఈ సందర్భంగా కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగదూడలను పరిశీలించారు. 40 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు నిర్వహించి మందులను పరిశీలించారు. అలాగే పశు గణన సర్వేను పరిశీలించారు. పలు సలహా, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా. రవీందర్, డా. సురేష్ గోపాల మిత్ర సూపర్ వైజర్ గోపాల్, గోపాల మిత్రలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి ప్రారంభం కోసం రిలే దీక్ష

కుంటాల, డిసెంబరు, 9 : (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం కుంటాల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని గత ఏడాది కాలంగా మరమ్మతుల పేరుతో మూసి ఉంచడంతో ఒక చిన్న ఇరుకు గదిలో వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది ఇబ్బంది పడడమేకాకుండా ప్రజలకు నాణ్యమైన వైద్య అందడం లేదని మిషన్ కుంటాల చైర్మన్ దొనికెన వెంకటేష్ సోమవారం నుండి రిలే దీక్ష ప్రారంభించారు. మూడు రోజుల పాటు రిలే దీక్షలు చేపట్టనున్నట్లు అనంతరం స్పందన రాకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం ఆయన దీక్షకు మాజీ సర్పంచ్ సమత, గ్రామస్తులు సంఘీభావం తెలిపారు.

'పంచాయతీ సెక్రెటరీలకు పనిభారం తగ్గించాలి'

కుంటాల, డిసెంబరు, 9 : (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ సెక్రటరీలకు పనిభారం తగ్గించాలని కోరుతూ సోమవారం ఎంపీడీవో లింబాద్రికి వినతి పత్రం అందజేశారు. ఒక పక్క ఎల్‌ఆర్‌ఎస్ సర్వే, మరో పక్క ఇందిరమ్మ ఇండ్ల సర్వే, కుటుంబ సర్వే తదితర వాటిని ఏకకాలంలో చేపట్టాలంటే ఇబ్బందిగా ఉందని ఎంపీడీవోకు సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇతర శాఖల పనులు, సర్వేలు ఆదివారం, పండుగ దినాల్లో మినహాయింపు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఎక్కువ రోజులు సమయం ఇవ్వాలని పేర్కొన్నారు.

'భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోండి'

లోకేశ్వరం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : లోకేశ్వరం మండలంలోని బామ్ని(కే) గ్రామస్థులు లోకేశ్వరం తహసీల్దార్‌కు, అదనపు కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడారు. పశువులకు మేత లేకుండా ఎస్సారెస్పీ భూములు ఆక్రమించుకొని దున్నుకుంటున్నారని, పశువులు మేయడానికి మేత లేకుండా పోతుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో బామ్ని(కే) గ్రామ వీడీసీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేకోద్యమంలో 122 మంది పై కేసు



జాతీయ రహదారిపై బైఠాయించిన మహిళలు (ఫైల్)

దిలావర్‌పూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక పోరాటంలో పాల్గొన్న దిలావర్‌పూర్, గుండంపల్లి గ్రామస్తులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. సుమారు 122 మందికి పైగా కేసులు నమోదు కాగా, అందులో 19 మంది మహిళలు ఉన్నట్లు తెలిసింది. దిలావర్‌పూర్ - గుండంపల్లి గ్రామాల మధ్య నిర్మించ తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. రాస్తారోకోలు, ధర్నాలు చేశారు. నవంబరు 26న దిలావర్‌పూర్, గుండంపల్లి గ్రామస్థులందరూ 61వ జాతీయ రహదారిపైకి వచ్చి రాస్తారోకో, ధర్నా చేశారు. వారితో మాట్లాడేందుకు వచ్చిన ఆర్డీవో రత్నకళ్యాణిని జాతీయ రహదారి పైనే 7 గంటల పాటు నిర్బంధించారు. ఆమె కారును ధ్వంసం చేశారు. ఈ సంఘటనను పోలీసులు చాలా సీరియస్‌గా తీసుకున్నారు. ఆ మరునాడే ఇథనాల్ పరిశ్రమను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన విరమించారు. ఎస్పీ జానకి షర్మిలను, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఆర్డీవో రత్నకళ్యాణిలను కలిసి ఆందోళనలో భాగంగా మీకు ఇబ్బంది పెట్టి ఉంటే పెద్ద మనసుతో మమ్మల్ని క్షమించాలని వేడుకున్నారు. ఇంత వరకు బాగానే ఉన్న ఆ తర్వాత పోలీసులు ఆందోళనలో పాల్గొన్న వారిపై కేసులు నమోదుకు ఉపక్రమించారు. దీంతో ఆయా గ్రామాల్లో ప్రజలు కేసుల నమోదు పైనే చర్చించుకుంటున్నారు. ఈ విషయమై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఇథనాల్ పరిశ్రమ రద్దు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలుపడంతో పాటు కేసులను ఎత్తి వేయాలని కోరనున్నట్లు తెలిసింది. ఇప్పటికే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కే.శ్రీహరిరావును కలిసి సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడించాలని ఆయా గ్రామాల మహిళలు కోరారు. వీలు చూసుకుని సీఎంను కలిసి మాట్లాడించేందుకు ప్రయత్నిస్తానని శ్రీహరిరావు మహిళలకు హామీ ఇచ్చారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గుర్తింపు సర్వే ప్రారంభం



వివరాలు నమోదు చేస్తున్న అధికారులు

- మొబైల్ యాప్ ద్వారా వివరాలు నమోదు చేస్తున్న సర్వే సిబ్బంది
- తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 కేటాయింపు
- జిల్లాలో 59,425 మంది దరఖాస్తుదారులు
- కార్యదర్శుల విధుల బహిష్కరణతో గ్రామాల్లో మొదలు కాని సర్వే

భైంసా, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమయింది. సోమవారం జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కేంద్రాల్లో వార్డు అధికారులు, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తుదారుల ఇళ్లకు తరలివెళ్లి లబ్ధిదారుల గుర్తింపు చర్యలకు శ్రీకారం చుట్టారు. పంచాయతీ కార్యదర్శులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో సర్వే విధులకు దూరంగా ఉన్నారు. దీంతో లబ్ధిదారుల గుర్తింపు సర్వే తొలి రోజు మున్సిపల్ కేంద్రాలకే పరిమితమయింది. ఇందిరమ్మ లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ పారదర్శకతతో చేపట్టేందుకు గాను ప్రభుత్వం ప్రత్యేకంగా మొబైల్ యాప్‌ను రూపొందించింది. లబ్ధిదారుల గుర్తింపు యాప్ ద్వారానే జరుగనుంది.

● జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 59,425 దరఖాస్తులు

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో అధికార యంత్రాంగం ఆరు గ్యారంటీల పథకాల కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇందులో జిల్లాలో మొత్తం 2,37,701 దరఖాస్తులు రాగా వీటిల్లో 59,425 దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చినవే ఉన్నాయి. ప్రస్తుతం అధికారులు ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుదారుల ఇళ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారుల గుర్తింపుకు చర్యలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది పారదర్శకత విధానాలతో వివరాల నమోదును చేపట్టారు.

● మొబైల్ యాప్ ద్వారా లబ్ధిదారుల గుర్తింపు

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు గాను ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే మొబైల్ యాప్‌ను రూపొందించి. లబ్ధిదారుల గుర్తింపు సంబంధిత యాప్ ద్వారానే జరుగనుంది. అనర్హులకు ఇళ్లు మంజూరు కాకుండా ఉండేందుకు ప్రత్యేకాధికారులు క్షుణ్ణంగా పర్యవేక్షణ, పరిశీలన చేపట్టేలా ప్రణాళికలు రూపొందించారు. సర్వే సిబ్బంది క్షేత్ర స్థాయిలో దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి మొబైల్ యాప్‌లో వారి వివరాలను నమోదు చేయనున్నారు. లబ్ధిదారుల పేరు, ఆధార్ నెంబరు, వార్షిక ఆదాయం, సొంత స్థలం, నివాస ప్రాంతం తదితర 35 ప్రశ్నలకు సంబంధించి వివరాలను యాప్‌లో నమోదు చేస్తున్నారు.



ఇందిరమ్మ ఇళ్లు నమునా

● జిల్లాకు 10,500 ఇండ్ల కేటాయింపు

రాష్ట్ర ప్రభుత్వం తొలివిడత కింద జిల్లాలోని ఒక్కో నియోజక వర్గానికి 3,500 చొప్పున మూడునియోజక వర్గాలకు కలిపి మొత్తం 10,500 ఇళ్లను కేటాయించింది. తొలివిడతలో మహిళల పేరిట ఇళ్లను మంజూరు చేయనున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం మంజూరు చేసిన ఇళ్లలో సొంత స్థలం ఉన్న పేదలకు ఇంటినిర్మాణం కోసం రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామని రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ప్రకటించింది. లబ్ధిదారుల గుర్తింపులో దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, దివ్యాంగులు, అనాథలు, ఒంటరి మహిళలు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లు, పారిశుద్య కార్మికులకు ప్రాధాన్యతనివ్వనున్నారు.

ఆలయ పరిసరాల్లో అంధకారం

- వీధి దీపాలు

వెలుగక భక్తుల ఇక్కట్లు

బాసర, డిసెంబరు, 9 : (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ పుణ్యక్షేత్రం బాసర సరస్వతి ఆలయం పరిసరాలు రాత్రి అంధకారం అలుముకుంటుంది. కొన్ని చోట్ల వీధి దీపాల లేక మరికొన్ని చోట్ల వెలుగక రాత్రి చీకట్లు ఉంటున్నాయి. దీంతో భక్తులు రాత్రుల్లో కాలు కదపాలంటే భయపడుతున్నారు. ఇటు ఆలయ అధికారులు కాని, గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. అధికారులు ఆలయం ప్రధాన రోడ్లు, వీధుల్లో గల వీధి దీపాల నిర్వహణపై దృష్టిసారించాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.

150 మంది గాయకులతో అమ్మవారి కీర్తనల ఆలాపన



కీర్తనలను ఆలపిస్తున్న మహిళలు

బాసర, డిసెంబరు, 9: (ఆంధ్రజ్యోతి) : అమ్మవారి కీర్తనల ఆలాపనలతో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంలో ఓలలాడింది. విపంచి సంగీత అకాడమి ఆర్మూర్ ఆధ్వర్యంలో జరిగిన చదువులమ్మ చెంత శతగళార్చన ఆదివారం రాత్రి వీనుల విందుగా సాగింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతి ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల అసిస్టెంట్ లెక్చరర్ డాక్టర్ స్వప్న రాణి పర్యవేక్షణలో సాగిన శత గళార్చన 150 మంది గాయని గాయకులు అమ్మవారి కీర్తనలను ఆలపించారు. శాస్త్రీయ బద్ధమైన కీర్తనలతో అమ్మవారి సంగీత సేవ చేశారు. సుమారు గంటన్నరకు పైగా వివిధ భక్తి గీతాలను ఆలపించారు. నందిపేట్ శ్రీ కేదారేశ్వర ఆశ్రమం వ్యవస్థాపకులు బాలయోగి రాములు మహారాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి శతగళార్చన ప్రారంభించారు. చివరగా అమ్మవారి హారతితో శతగళార్చన కార్యక్రమం ముగిసింది. శత గళార్చనలో పాల్గొన్న గాయ కులకు దేవస్థానం తరపున రాములు మహారాజ్, కార్యనిర్వహణ అధికారి గాయకులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. విపంచి వ్యవస్థాపకులు నరసింహ చారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతాం



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు



సభకు హాజరైన ఆదివాసీ ప్రజలు

ఇంద్రవెల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగం కల్పించిన ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతామని, ఆదివాసీ బిడ్డలకు న్యాయం జరిగే దాకా తమ పోరాటం కొనసాగిస్తామని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మహిపతి అరుణ్‌కుమార్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ఆదివాసీ గిరిజన అమరవీరుల స్థూపం వద్ద డిసెంబర్ 9 ఆదివాసీ అస్తిత్వ పోరాట దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివాసీ అస్తిత్వ పోరుగర్జన నిర్వహించిన బహిరంగ సభకు ఆదివాసీలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా ఆదివాసీ గిరిజన అమరవీరులకు ఘన నివాళి అర్పించారు. సభ ప్రారంభానికి ముందు కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ అస్తిత్వ పోరుగర్జన సభలో తొమ్మిది తీర్మానాలను ఆదివాసుల సమక్షంలో ప్రవేశపెట్టారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మహిపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ దశాబ్దాల తరబడి రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం ఆదివాసీలు పోరాటం చేస్తుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలకు న్యాయం చేయడం లేదని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ఉంటే ఆదివాసీలు చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే దాకా తమ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.

● ఆదివాసి అస్తిత్వ పోరు గర్జన సభలో ఆదివాసీ డిమాండ్లు

చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించి వారి ఎస్టీ హోదాను రద్దు చేయాలి, మెస్రం నీలాబాయి కుటుంబాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలి, జైనూర్ సంఘటనతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో వంద శాతం విద్య, ఉద్యోగ, వైద్య, ఉపాధి అవకాశాలు ఆదివాసులకే కల్పించాలి. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వంద శాతం రిజర్వేషన్‌లు ఆదివాసీలకే కేటాయించాలి., ఆదివాసులు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి. ఏజెన్సీ ప్రాంతాలో 1/70 పిసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి. జిల్లా, మండల కేంద్రాల్లో ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఆదివాసీలకు ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలి. వారికి ఉచిత నీరు, కరెంటు, విద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలి. నాన్ ఏజెన్సీ గ్రామాలను ఏజెన్సీ గ్రామాలుగా గుర్తించాలి. ఆదివాసీ సమస్యలను ఏప్రిల్ 10 వరకు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను పరిష్కరించకపోతే ఆదివాసీ గిరిజన తెగలను ఏకం చేసి తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కన్వీనర్ బుర్స పోచయ్య, రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్, రాష్ట్ర నాయకులు పూర్క బాపురావు, మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఆత్రం భుజంగరావు, ఆదివాసీ గోండ్వానా రాయిసెంటర్ జిల్లా సార్మేడీ మెస్రం దుర్గు, ఆదివాసీ సమన్వయ కర్త సీడాం భీంరావ్, కేస్లాపూర్ సార్మేడీ మెస్రం వెంకట్రావు, జిల్లా అధ్యక్షుడు పెందోర్ దాదిరావ్, జిల్లా కోశాధికారి కోట్నాక్ బారిక్, మండల అధ్యక్షులు పూర్క చిత్రు, మండల గౌరవాధ్యక్షులు జుగ్నాక్ భారత్, నాయకులు ఆర్కా ఖమ్ము, కనక తుకారం, తోడసం నాగోరావు, తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు మాయం

- అధికారుల కళ్లు కప్పిన మాఫియా
- ఖానాపూర్‌లో జోరుగా దందా
- రాజకీయ ప్రత్యర్థులే కీలకం
- తరుగుతున్న ప్రకృతి సంపద

ఖానాపూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా మొరం తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని తహసీల్దార్ కార్యాలయానికి తీసుకురావాలని అధికారులు ఆదేశించగా వాటిని వేరే ప్రాంతానికి తరలించినట్లు తెలిసింది. ఖానాపూర్ పట్టణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఖానాపూర్ తహసీల్దార్ శివరాజ్ తెలిపిన కథనం ప్రకారం.. పట్టణ శివారు ప్రాంతాల నుంచి మొరాన్ని తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను సోమవారం మధ్యాహ్నం సమయంలో రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. కాగా పట్టుకున్న ట్రాక్టర్లను తహసీల్దార్ కార్యాలయానికి తీసుకు రావాలని సంబంధిత అధికారులు డ్రైవర్లకు సూచించారు. దీంతో రెండు ట్రాక్టర్లను వాటి యజమానులు తహసీల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చి జరిమానా చెల్లించగా మరో రెండు ట్రాక్టర్లకు సంబంధించిన డ్రైవర్లు అక్కడి నుంచి పారి పోయారు. ఆ తర్వాత వచ్చి అధికారుల కళ్లు కప్పి ఆ ట్రాక్టర్లను తరలించుకు వెళ్లారు. తప్పించుకుపోయిన ట్రాక్టర్ల వివరాలను తెలుసుకొని వారిపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శివరాజ్ తెలిపారు. కాగా ఇటీవల కాలంలో మొరం మాఫియా ఆగడాలు ఖానాపూర్‌లో హద్దులు మీరుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మొరం, ఇసుక అక్రమ దందాలపై ప్రశ్నించిన వారిని, అడ్డుకున్న అధికారులను సైతం వీరు బెదిరించేందుకు వెనకాడడం లేదు. ఈ అక్రమ ఇసుక, మొరం దందాలు నడిపే వ్యక్తులు వెనకాల ఉండి నేరాలను ప్రోత్సహించేలా డ్రైవర్లను ఉసిగొలుపుతున్నట్లు తెలుస్తోంది. ఇసుక, మొరం తరలించేటప్పుడు అడ్డుగా ఎరువు వచ్చినా ఉపేక్షించబోమన్నట్లుగా వీరి వ్యవహార శైలి ఉందని చెబుతున్నారు. ఓ రెండు వేర్వేరు ప్రధాన రాజకీయ పార్టీలలో ఉన్న ఒకరిద్దరు నాయకులు తమ మధ్యలో ఏళ్ల తరబడిగా ఉన్న వ్యక్తిగత కక్షలను దృష్టిలో ఉంచుకొని ఒకరిపై ఒకరు ఫిర్యాదులకు పాల్పడుతూ పట్టణంలో కొత్త వివాదాలకు తెరలేపుతున్నట్లు మరో ప్రచారం జరుగుతోంది. వారి మధ్యలో ఉన్న వివాదాలతో ఒకరి దందాపై మరొకరు ఫిర్యాదులు చేసుకుంటూ ఆ నెపాన్ని ఇతరులకు ఆపాదిస్తూ పట్టణంలో అలజడి సృష్టిస్తున్నారు. నిన్న మొన్నటి వరకు ప్రభుత్వ భూములలో యథేచ్ఛగా తవ్వకాలు జరిపిన ఈ మొరం మాఫియా ఆ భూములను ఎందుకు పనికి రాకుండా మార్చేశారని పలువురు ఆరోపిస్తున్నారు. తాజాగా పట్టాభూమి నుంచి మొరాన్ని తరలిస్తున్నామని కొత్త ఎత్తుగడను తెరపైకి తెచ్చి స్థానికుల అవసరాల పేరిట లేని డిమాండ్‌ను సృష్టించారు. కృత్రిమ కొరతను సృష్టిస్తున్న వీరు గతంలో రూ. 400లకు దొరికే మొరం ట్రిప్పు ధరను అమాంతం రూ. 1000 పెంచారు. ఈ కృత్రిమ కొరతను సృష్టించడం ద్వారా ఇటు ఇళ్లు కట్టుకునే సామాన్యులపై అదనపు భారాన్ని మోపుతూ వారి లక్ష్యాన్ని చేరుకుంటున్నారు. రాజకీయంగా తమకున్న పలుకుబడిని ఉపయోగించుకొని సాగిస్తున్న ఈ అక్రమ మొరం, ఇసుక దందాలను నిరంతరంగా నడిపించేందుకు ట్రాక్టర్ యజమానులకు ట్రిప్పుకు ఎంతో కొంత ముక్కుబడిగా చెల్లిస్తూ భారీగా వచ్చిన ఆదాయాన్ని మాత్రం సదరు బడా బాబులు నొక్కేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విలువైన ప్రకృతి సంపదను దోచుకుని కొంతమంది నిత్యం లక్షల రూపాయలు కొల్లగొడుతున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం ఈ అక్రమార్కులపై దృష్టి సారించాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

చివరిరోజు దళారీలదే హవా!

● బోథ్ మార్కెట్‌లో సోయాబీన్ కొనుగోలులో గోల్‌మాల్

బోథ్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : బోథ్‌మార్కెట్ యార్డులో ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ద్వారా సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన సోయాబీన్ పంట ఈనెల 5వతేదీతో ముగిసిపోయింది. చివరి రోజు మార్కెట్‌యార్డు అంతా దళారీలతో నిండిపోయింది. రైతుల ముసుగులో దళారీలు రంగప్రవేశం చేశారు.

● ఎలాంటి కండిషన్ లేకుండానే కొనుగోలు...

మార్కెట్ యార్డులో కొనుగోలు చేసిన సోయా పంట చివరి రోజున ఎలాంటి కండిషన్ లేకుండానే కొనుగోలు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దళారీలు కొంతమంది సంపన్న రైతులతో కొనుగోలుదారులు మిలాకత్ అయి అడ్డగోలుగా కొనుగోలు చేశారన్న విమర్శలు వస్తున్నాయి. రైతు విక్రయిస్తే మట్టి తేమ నాసిరకం తదితర అంశాలపై కొర్రీలు పెట్టిన అధికారులు చివరి రోజు మాత్రం అవేవీ పట్టించుకోలేదనే ఆరోపణలుఉన్నాయి.. దీంతో రైతులు నష్టపోగా దళారీలు లాభపడ్డారన్న ఆరోపణలు వస్తున్నాయి. పంట కొనుగోళ్లలో చివరి రోజున భారీగా చేతులు తడిపారని విమర్శలు వస్తున్నాయి.

● ముక్కిపోయిన సోయాలు సైతం...

పంట కొనుగోలు చివరి రోజు కావడంతో కొంతమంది దళారీలు గతంలోనే తక్కువ ధరల్లో కొనుగోలు చేసి ఉంచిన సోయా పంటను మార్కెట్‌కు తీసుకువచ్చారు. తీసుకువచ్చిన సోయాలలో మట్టిని కలిపి విక్రయించారన్న ఆరోపణలు వస్తున్నాయి. ముక్కిపోయి మట్టితో నిండి ఉన్న బస్తాలను జల్లెడ పట్టించకుండానే కొనుగోలు చేశారని రైతులు అంటున్నారు. ఈ ప్రాంతంలో నుంచి మార్క్‌ఫెడ్ గోడౌన్‌లకు చేరిన సోయాబస్తాలను జిల్లాస్థాయి అధికారులు పరిశీలిస్తే ఏ స్థాయిలో అవినీతి అక్రమాలు జరిగాయి అనేది రుజువు అవుతుంది.



నాసిరకమైన సోయా పంట

● అక్రమాలు జరగలేదు

పంట కొనుగోలులో ఎలాంటి అక్రమాలు జరగలేదు. దళారీల వద్ద పంట కొనుగోలు చేయలేము. జల్లెడ పట్టిన తర్వాతనే పంట కొనుగోలు చేశాం.

– గోలిస్వామి, సెంటర్ ఇన్‌చార్జి

రియల్ కలవరం



- జిల్లాలో పడిపోయిన భూముల అమ్మకాలు, కొనుగోళ్లు
- పూర్తిగా తగ్గిపోయిన రిజిస్ట్రేషన్‌లు
- సర్కారు రాబడిలో కోత
- అడ్వాన్స్‌ల వ్యవహారంలో తలెత్తుతున్న వివాదాలు
- చెల్లింపుల కోసం ఘర్షణలు

నిర్మల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ విధానాల కారణంగా భూముల అమ్మకాలు, కొనుగోలు ప్రక్రియ అమాంతం పడిపోయింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన ఓ జీఓ కారణంగా భూముల క్రయ విక్రయాలపై పకడ్బందీ చర్యలు మొదలయ్యాయి. గతంలో పెద్దఎత్తున సాగిన ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లు అమాంతం తగ్గిపోయాయి. మొన్నటి వరకు ప్రతీరోజూ ఇక్కడి నిర్మల్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో 50 నుంచి 70 వరకు భూముల అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించిన డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్‌లు అయ్యేవి. ప్రస్తుతం వీటి సంఖ్య ప్రతీరోజూ పది కూడా దాటడం లేదంటే పరిస్థితి ఎంత పతనమైందో అర్థం చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్‌లు గణనీయంగా తగ్గిపోవడంతో ప్రభుత్వానికి రావాల్సిన రాబడి అంతా ఒక్కసారిగా తగ్గిపోయింది. భూముల రిజిస్ట్రేషన్‌లు తగ్గిన కారణంగా సర్కారు ఆదాయమే కాకుండా భూముల అమ్మకాలు, కొనుగోళ్లపై ఆధారపడ్డ బ్రోకర్‌లు, రియల్టర్ల ఆదాయం సైతం పడిపోయింది. మొన్నటి వరకు నిర్మల్‌తో పాటు భైంసా, ఖానాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల పరిధిలో వందలాది మంది బ్రోకర్‌లు ఈ దందాను ప్రధాన ఆదాయంగా చేసుకొని జీవించేవారు. అయితే ప్రస్తుతం వీరందరి ఉపాధి ప్రశ్నార్థకంగా మారిపోయింది. వీరితో పాటు డాక్యుమెంట్ రైటర్‌లు, లైసెన్సుడు సర్వేయర్‌ల ఉపాధి కూడా తగ్గిపోయింది. అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో డీటీసీపీ అప్రూవుడు ఉన్న ప్లాట్లను మాత్రమే రిజిస్ట్రేషన్‌లు చేస్తున్న కారణంగా నిర్మల్ జిల్లాలో పది డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌లు కూడా జరగడం లేదంటున్నారు. జిల్లా కేంద్రమైన నిర్మల్‌తో పాటు భైంసా, ఖానాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల పరిధిలో కొన్ని చోట్ల మాత్రమే రియల్టర్లు అప్రూవుడు లే అవుట్ ప్లాట్లను ఏర్పాటు చేశారు. అయితే మొన్నటి వరకు ఎక్కడ కూడా అప్రూవల్ లేకుండానే ప్లాట్లను ఏర్పాటు చేయడం, వాటిని అడ్డగోలుగా విక్రయించడం సహజమైంది. అప్పట్లో ఆదాయానికి ఎక్కువ ప్రాధాన్యతనివ్వడంతో ఎక్కడ కూడా రిజిస్ట్రేషన్‌లకు బ్రేక్ పడలేదు. ప్రభుత్వం డీటీసీపీ అప్రూవ్‌డు ప్లాట్లకు మాత్రమే రిజిస్ట్రేషన్‌లు చేయాలంటూ నిబంధనలు విధించడంతో ఒక్కసారిగా రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ కుప్పకూలిపోయింది.

ప్రత్యేక జీఓతో కుప్పకూలిన రియల్ ఎస్టేట్

అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో కొనసాగుతున్న సమయంలో జారీ చేసిన 257 నంబర్ జీఓ రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియకు శాపంగా మారింది. ఈ 257 జీఓ ప్రకారం డీటీసీపీ అప్రూవుడ్ ఉన్న ప్లాట్లను మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాలన్న నిబంధన ఖచ్చితంగా అమలు చేయాలని నిబంధన తెరపైకి వచ్చింది. ఈ జీఓకు కొంతకాలం పాటు పెద్దగా ప్రాధాన్యతనివ్వని అధికారులు ఆ తరువాత సర్కారు నుంచి తమకు అందిన హెచ్చరికల కారణంగా దీనిపై సీరియస్‌గా వ్యవహరించడం మొదలు పెట్టారు. దీని కారణంగా ప్రస్తుతం ప్లాట్ల క్రయ విక్రయాలన్ని గణనీయంగా పడి పోయాయి. బ్యాంకు రుణాల కోసం ఇళ్లను తనఖా పెట్టేవారు, ఆ తరువాత వాటిని రద్దు చేసుకునే వారితో మాత్రమే రిజిస్ట్రేషన్ కార్యాలయం కనిపిస్తోందని చెబుతున్నారు. ఈ వ్యవహారం కారణంగా ఇటు భూముల క్రయ విక్రయాలు పడిపోవడమే కాకుండా రియల్టర్ల ఆధాయం పూర్తిగా తగ్గిపోవడం అలాగే వందలాది మంది బ్రోకర్‌ల ఉపాధికి గండి పడిందంటున్నారు.

పడిపోయిన భూముల ధరలు

మొన్నటి వరకు జిల్లా కేంద్రమైన నిర్మల్‌తో పాటు భైంసా, ఖానాపూర్ పట్టణాల్లోనూ అలాగే వీటికి సమీపంలోని గ్రామాలు, నేషనల్ హైవే పక్కన గల భూములకు పెద్ద ఎత్తున డిమాండ్ కొనసాగింది. అయితే హైదరాబాద్‌లో మొదలైన హైడ్రా ఆపరేషన్ మొత్తం రియలేస్టేట్ రంగాన్ని పతనం చేసిందని అంటున్నారు. హైడ్రా ప్రభావం జిల్లాలో కూడా తీవ్రంగా మారిందని చెబుతున్నారు. మొన్నటి వరకు జిల్లాలో ఎకరం భూమి కోటి నుంచి ఐదు కోట్ల రూపాయల వరకు పలకగా ప్రస్తుతం 50 నుంచి 70 లక్షల రూపాయల వరకు కూడా ధర పలకడం లేదంటున్నారు. వ్యవసాయ భూములతో పాటు ప్లాట్ల ధరలు కూడా గణనీయంగా తగ్గిపోయాయి. దీంతో మొన్నటి వరకు పొదుపు కోసం భూములపై పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టిన వారంతా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్లాట్ల ధరలు, వ్యవసాయ భూముల ధరలు ప్రస్తుతం తగ్గిపోవడంతో భవిష్యత్‌లోనైనా ఈ భూముల ధరలు పెరుగుతాయో లేదోనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చాలా మంది మధ్య తరగతి ప్రజలు అలాగే ఉద్యోగులు, ప్రైవేటు వ్యాపారులు తాము కూడబెట్టిన డబ్బులను భూములపై పెట్టుబడులుగా పెట్టారు. మొన్నటి వరకు పెద్దమొత్తంలో ఆదాయం లభించగా ప్రస్తుతం ధరలన్నీ గణనీయంగా పడిపోవడంతో వారంతా ఆవేదనకు గురవుతున్నారు. చాలా మంది తమ పిల్లల పెళ్లిలు, చదువుల కోసం ప్లాట్లను కొనుగోలు చేసి పెట్టుబడులుగా పెట్టారు. అయితే ప్రస్తుతం ధరలు పూర్తిగా తగ్గిపోవడంతో వారు ఆ భూములను అమ్మేందుకు వెనకాడుతున్నారు. ప్రభుత్వ విధానాల కారణంగా రియలేస్టేట్ రంగం ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో ఆ రంగంపై ఆధారపడ్డ వేలాది మంది ప్రస్తుతం తల్లడిల్లిపోతున్నారు.

గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదు



గత 20 సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నాను. గతంలో ఎన్నడు ఇలాంటి పరిస్తితి చూడలేదు. మార్కెట్‌లో డబ్బుల చెలామణి పూర్తిగా తగ్గిపోయింది. ప్లాట్లు, ఇల్లు కొనేందుకు ప్రజలు ఆసక్తి చూపడం లేదు. అప్పులు చేసి వెంచర్‌లు వేసిన వారి పరిస్థితి మరీ దయనీయంగా మారింది. నాలా కన్వర్షన్ చేసిన భూముల్లోని ప్లాట్లను సైతం రిజిస్ట్రేషన్ చేయడం లేదు. ఇలా రకరకాల కారణంగా రియల్ ఎస్టేట్ రంగం దారుణంగా పడిపోయింది.

- నయీముద్దీన్, రియల్టర్, నిర్మల్

257 జీఓతో ప్రభుత్వ ఆదాయం తగ్గింది



257 జీఓతో డీటీసీపీ అప్రూవల్ ఉన్నవి మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాలని నిబంధన అమలులోకి వచ్చింది. అప్పటి నుంచి పెద్దఎత్తున ప్రభుత్వ ఆదాయం తగ్గిపోయింది. గతంలో ఖానాపూర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రోజుకు 25 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ అయితే ప్రస్తుతం రోజుకు ఐదు కూడా కావడం లేదు. కేవలం బ్యాంకు రుణాల కోసం ఇళ్లను తాకట్టు పెట్టేవారు, తాకట్టును విడుదల చేసుకునే వారు మాత్రమే వస్తున్నారు.

- స్వామి దాస్, సబ్ రిజిస్ట్రార్, ఖానాపూర్

ప్రజాసమస్యలను తక్షణం పరిష్కరించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్


ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ అర్బన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్‌కుమార్‌తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. విద్య, వైద్యం, ధరణి, పింఛన్లు, రెవెన్యూ, వ్యవసాయం తదితర సమస్యల పరిష్కారానికి తక్షణచర్యలు తీసుకోవాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారీగా వచ్చిన ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, ప్రాధాన్య క్రమంలో పరిశీలించాలని, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదుదారులకు పరిష్కార అంశాల సమాచారం అందించాలన్నారు. అనంతరం శాఖల వారీగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార పురోగతిని సమీక్షించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సీఎం కప్ టోర్నమెంట్


ఏర్పాట్లు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లాకేంద్రంలోని ఎన్టీఆర్ మినీస్టేడియంలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు సీఎం కప్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించనున్నారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ సోమవారం ఏర్పాట్లను స్టేడియంలో పరిశీలించారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఈశ్వర్ తెలిపారు. అథ్లెటిక్స్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, యోగాసన తదితర విభాగాల్లో పోటీలుంటాయన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని పోటీల్లో పాల్గొనాలని కోరారు. సానిటరీ ఇన్స్‌పెక్టర్ దేవిదాస్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యూ లోలంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా క్రీడాధికారి


న్యూ లోలంలో క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న జిల్లా క్రీడాభివృద్ధి అధికారి

దిలావర్‌పూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని న్యూ లోలం ఎల్ఎస్ఆర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండలస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అరుణరాణి తెలిపారు. సోమవారం జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఎంఈవో శంకర్‌లతో కలిసి క్రీడా మైదానాన్ని పరిశీలించారు. మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి అవకాశం కల్పిస్తామన్నారు. క్రీడాకారులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు ముథోల్‌లో
జగద్గురు నరేంద్రచార్య మహారాజ్ పాదుకా దర్శనం

ముథోల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన ముథోల్‌లోని బసవగార్డెన్‌లో మంగళవారం స్వస్వరూప్ సంప్రదాయ సేవా సమితి ఆధ్వర్యంలో జగద్గురు నరేంద్రచార్య మహారాజ్ పాదుకా దర్శన కార్యక్రమం జరుగనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి భక్తులు హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి పాదుకా దర్శన కార్యక్రమం ఉంటుందన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



కుంటాల, డిసెంబర్; 9 : (ఆంధ్రజ్యోతి) : కుంటాల మండలంలోని కల్లూరు గ్రామంలో సోమవారం అయ్యప్ప పడి పూజ ఘనంగా నిర్వహించారు. స్థానిక స్వాములు సునీల్‌రెడ్డి, నవీన్‌రెడ్డిల ఆధ్వర్యంలో చేపట్టిన ఇట్టి పడిపూజ కార్యక్రమానికి గురుస్వాములు జక్కని గజేంధర్, హరి ప్రసాద్, రాజేంధర్ రెడ్డి తదితరులు పాల్గొని అయ్యప్ప, సుబ్రహ్మణ్య స్వామి, గణపతి దేవతలకు అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి 18 మెట్లకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు.

అంబులెన్స్‌లో సుఖప్రసవం



భైంసా రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : తానూర్ మండలం బోల్సా గ్రామానికి చెందిన కావేరికి పురిటి నొప్పులు రావడంతో 108 సిబ్బందికి బోల్సా గ్రామానికి చేరుకున్నారు. అంబులెన్స్‌లో భైంసా ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటినొప్పులు తీవ్రం కావడంతో అంబులెన్స్‌లో సుఖప్రసవం చేసి తల్లి బిడ్డను రక్షించారు. 108 సిబ్బంది ఈఎంటీ సాయి ప్రసాద్, పైలెట్ మోహినుద్దీన్‌లకు కావేరి భర్త విజయ్, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

గురుకులాల్లో అధ్వానస్థితిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో అధ్వాన్న పరిస్థితులు నెలకొన్నాయని భారత రాష్ట్ర సమితి నాయకులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రజావాణిలో గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించడం లేదని, విద్యుత్ తదితర మౌలిక సౌకర్యాలు కొరవడ్డాయని తెలిపారు. నిర్వహణ లోపాలు సరిదిద్దాలని కోరారు. నహీం ఖాన్, రిజ్వాన్, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

ఆల్ఫోర్స్ స్కూల్‌లో పోలీసుల ఓపెన్ హౌస్


ఆయుధ వినియోగంపై వివరిస్తున్న అధికారులు


నిర్మల్ కల్చరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణం ఆల్ఫోర్స్ స్కూల్‌లో సోమవారం పోలీసు శాఖ ఓపెన్ హౌస్ నిర్వహించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఎస్పీ ఆదేశంతో ఆర్ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్‌లో విద్యార్థులకు పోలీసుల సేవలను వివరించారు. ఆయుధాల వినియోగం, బాంబ్ డిస్పోజల్ సామాగ్రి వాటి వినియోగంతో పాటు డయల్ 100పై అవగాహన కల్పించారు. ఏ. రమణ, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ఎస్పీ జానకి షర్మిలను సోమవారం నూతనంగా నియమితులైన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సమరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమన్ అలీ ఆయన వెంట ఉన్నారు.

'జీవో 510తో అన్యాయం జరిగింది..
జీతం పెరగక ఈ జీవితం ముగిస్తున్నా'

- నా చావుతోనైనా నా తోటి వారికి న్యాయం జరగాలి
- కాంట్రాక్ట్ ఉద్యోగి ఆత్మహత్య
- సూసైడ్ నోట్ రాసి తనువు చాలించిన భరత్


భరత్ రాసిన సూసైడ్ నోట్ ఇదే


భరత్ (ఫైల్)

నిర్మల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రానికి చెందిన వైద్య, ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగి వకుళాభరణం భరత్‌కుమార్ సోమవారం సాయంత్రం తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తీవ్ర కలకలం రేపింది. గత సర్కారులు ఇచ్చిన జీవోలు తన ఆత్మ హత్యకు కారణం అంటూ ఆయన పేర్కొన్నారు. ఆత్మహత్యకు ముందు భరత్ రాసిన సూసైడ్ నోట్ తీవ్ర మనోవేదనతో రాసినట్లు ఉంది. ఆ లేఖ సారాంశం ప్రకారం మా అమ్మానాన్నల కడుపులో పుట్టడం నా అదృష్టమని, పెద్ద ఉద్యోగం వస్తుందని కలలు కన్నానని పేర్కొన్నాడు. " 2018లో డీఎస్సీ ద్వారా నియామకం పొంది ఆరోగ్యశాఖలో ఆర్ఎన్‌టీసీపీ విభాగంలో సీనియర్ ట్రీట్మెంట్ ల్యాబ్ సూపర్‌వైజర్‌గా ఉద్యోగం పొందాను. జీవితంలో స్థిరపడతానని ఆశించినా కానీ నాకన్నా హోదా తక్కువ ఉన్నవారికి ఇదే శాఖలో తన జీతం ఎక్కువగా రావడం... నా జీతం మాత్రం పెరగకుండా కాంట్రాక్ట్ పద్ధతిలోనే ఉండిపోవడంతో తీవ్రంగా నిరాశ చెందాను. నాతో పాటు తనలాంటి వాళ్లను రెగ్యులర్ చేసే విష యంలో జీవో 510 అన్యాయం చేసింది. అప్పటి ప్రభుత్వంలో వచ్చిన ఈ జీవో వల్ల తాము నష్టపోయామని పేర్కొన్నాడు. ఇటీవల జీవో 16 కూడా అమలు చేయవద్దని హైకోర్టు ఆదేశాల మేరకు కొత్తగా రెగ్యులర్ చేయ వద్దని ఉత్తర్వులు వచ్చాయి. దీంతో తాము తీరని అన్యాయానికి గుర య్యాము. ఉద్యోగం రెగ్యులర్ అవుతుందని ఎంతో ఆశతో ఎదురు చూశాను కానీ అది జరగకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాను. నా భర్య పల్లవికి అన్యాయం చేస్తున్నాను. కొడుకు దేవాను వదిలి వెళ్లిపోతున్నాను. మీ ఇద్దరినీ బాగా చూసుకుంటానని కలలు కన్నాను. కానీ ఉద్యోగం రెగ్యులర్ కాకపోవడంతో మీకు చెప్పినట్లుగా ముందుకు వెళ్లలేక పోయాను. ఇంతకాలం పని చేసిన కాలంలో నాకు రావాల్సిన పీఆర్ఎల్ బకాయిలు వస్తే నా భార్యకు, తల్లికి ఇవ్వండి" అంటూ తన సహచర ఉద్యోగులు సంఘం నాయకులను ఆ లేఖలో కోరారు. నా ఆత్మహత్యతో అయినా మిగతా వారికి న్యాయం జరగాలి. ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయిలో తెలిసేలా చూడండి అంటూ 3194 ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్‌గౌడ్‌ను ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. అమ్మానాన్న సారీ... అంటూనే ఇంతకాలం తాను పని చేసిన కాలంలో సహచర ఉద్యోగులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అందరికీ రుణపడి ఉంటాను అంటూ సూసైడ్ నోట్ రాశారు. భరత్ మృతి ఆరోగ్య శాఖ ఉద్యోగుల్లో తీవ్ర విశాదాన్ని నింపింది. కాగా భరత్‌కు భార్య, రెండేళ్ల కుమారుడు ఉన్నారు. నిర్మల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణమోహన్ గౌడ్, తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.


భార్యకు ఉద్యోగం ఇవ్వాలి

ప్రభుత్వం కారణాలు జీతాలు పెంచకపోవడం గతంలో ఉన్న 510 జీవో కారణంగా ఉద్యోగం రెగ్యులర్ కాలేదన్న బాధతో ఆత్మహత్య చేసుకున్న భరత్ కుటుంబానికి న్యాయం చేయాలి. ప్రభుత్వం ఆయన భార్య పల్లవికి ఉద్యోగం కల్పించాలి. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.

కృష్ణమోహన్ గౌడ్
జిల్లా ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం 3194

మాజీ ఎమ్మెల్యేలకు
నిధులు కేటాయించడం అప్రజాస్వామికం

- అసెంబ్లీ సమావేశంలో ముథోల్ ఎమ్మెల్యే పవార్ రాంరావ్ పాటిల్
- ముఖ్యమంత్రి, మంత్రులపై విమర్శలు


అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతున్న ముథోల్ ఎమ్మెల్యే

భైంసా, డిసెంబరు 9 : రాజ్యాంగబద్ధంగా శాసనసభకు ఎన్నికైన సభ్యులకు కాకుండా మాజీ ఎమ్మెల్యేలకు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం అప్రజాస్వామికమని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ ఆక్షేపించారు. సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశంలో ముథోల్ ఎమ్మెల్యే పవార్ రాంరావ్ పాటిల్ మాట్లాడారు. రాష్ట్ర మంత్రులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరిస్తూ ప్రోటోకాల్ ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య విధానాలను కాలరాసే విధంగా ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యేలకు నిధులు కేటాయించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. మంత్రులు సీతక్కతో పాటు ఇతర మంత్రులకు సంబంధిత నిధుల కేటాయింపు విషయంలో తమ తీరును మార్చుకోవాలని సూచించారు. ప్రజాతీర్పును గౌరవిస్తూ ప్రజాసామ్యబద్ధంగా నడుచుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ఇదే క్రమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సర్వీయ కేంద్ర మాజీ మంత్రివర్యులు సుష్మా స్వరాజ్ భాగస్వామ్యం ఎంతో ప్రధానమైనదన్నారు. అలాంటి ప్రధాన నాయకురాలి పేరు, పాత్రను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విస్మరించడం శ్రేయస్కరం కాదన్నారు. సుష్మాస్వరాజ్ తెలంగాణ తీర్మాణానికి మద్దతు ఇచ్చిందన్న విషయాన్ని విస్మరించరాదన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఒక్కరి వల్లనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా సిద్ధించిందని పేర్కొనడం భావ్యం కాదన్నారు. ఎందరో మంది ఆత్మ బలిదానాలు, ప్రాణ త్యాగాల మూలంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్న విషయం ప్రతి ఒకరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన దశాబ్ద కాలం అనంతరం అసెంబ్లీలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల ప్రభుత్వానికి బీజేపీ పార్టీ తరపున ధన్యావాదలు తెలిపారు. గత ప్రభుత్వం తప్పిదాల మూలంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రగతి నిలిచిపోయిందని, రేవంత్‌రెడ్డి సర్కార్ అలాంటి తప్పిదాలు చేయకుండా ఆదర్శంగా వ్యవహరించాలని సూచించారు. ప్రోటోకాల్, ప్రజాస్వామ్య విధానాలను అపహాస్యం చేస్తే సహించబోమని స్పష్టం చేశారు. .

'సర్పంచ్‌లను అరెస్ట్ చేయడం సరికాదు'

పెంబి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తాజా మాజీ సర్పంచ్‌లను పోలీసులు సోమవారం ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ... పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ మంత్రులకు వినతిపత్రాలు ఇచ్చేందుకు వెళ్తున్నారని ముందస్తు అక్రమంగా అరెస్ట చేయడం సరికాదన్నారు. ఎన్నికలకు ముందు సర్పంచ్ బిల్లులు చెల్లించి ఆదుకుంటామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు జరుపుకుంటుందన్నారు.

చెరువులో పడ్డ మహిళను కాపాడారు


ఆత్మహత్య చేసుకునేందుకు చెరువులో దూకిన మహిళను బయటకు తీసి సీపీఆర్ చేస్తున్న కానిస్టేబుల్ కృష్ణ చౌహాన్

నర్సాపూర్(జి), డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన పందిరి మమత సోమవారం 12 గంటల సమయంలో బసంత(లక్ష్మీ) చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు సమాచారం పోలీసులకు, గ్రామస్తులకు అందించారు. వెంటనే డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ కృష్ణ చౌహాన్, పాత్రికేయుడు జాబీర్ చెరువు వద్దకు వెళ్లారు. అప్పటికే నీటిని మింగడంతో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతోంది. మమతకు కానిస్టేబుల్ కృష్ణ చౌహాన్, పాత్రికేయుడు జాబీర్ సీపీఆర్ చేసి నీటిని బయటకు తీశారు. చెరువు వద్దకు 108 అంబులెన్స్ రాకపోవడంతో స్థానికులు 30 పడకల ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చెరువులో పడ్డ మహిళకు ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఏది ఏమైనా సీపీఆర్ చేసి ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ కృష్ణ చౌహాన్, పాత్రికేయుడు జాబీర్‌ను మండల ప్రజలు అభినందించారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల
గుర్తింపు సర్వేను బహిష్కరించిన పంచాయతీ కార్యదర్శులు

భైంసా, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సమస్యలను పరిష్కరించాలని, డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గుర్తింపు సర్వే విధులను బహిష్కరించారు. సోమవారం నుంచి సర్వే ప్రారంభం కావాల్సిఉండగా పంచాయతీ కార్యదర్శులు సంబంధిత సర్వేను జిల్లావ్యాప్తంగా బహిష్కరించారు. ఇందులో భాగంగానే ఆయా మండలాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు అక్కడి ఎంపీడీవోలకు సంబంధిత విషయంలో వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల గుర్తింపు బాధ్యతను తమకు కాకుండా ఇందిరమ్మ గ్రామ స్థాయి కమిటీలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇదే క్రమంలో పంచాయతీ కార్యదర్శులకు ఇతర శాఖల పనులు,సర్వేలు అప్పగించే పక్షంలో సర్క్యులర్ ద్వారానే ఆదేశాలు జారీ చేయాలన్నారు. అంతేకాకుండా ఆదివారాలు, పండుగలు,సెలవు దినాల్లో సర్వేలు,పనులకు మినహాయింపు ఇవ్వాలన్నారు. ఒత్తిడిలు, టారెట్లు పెట్టి మానసికంగా ఇబ్బందులకు గురి చేయరాదన్నారు.